## పీఠిక

'దేవాలయ'మంటే దేవుని ఆలయము, అంటే సాక్షాత్ భగవంతుడి నివాస స్థలము. దేవస్థానములకు వెళితే మన కోరికలు భగవంతుని చరణములకు చేరుకొనును, మనఃశాంతి దొరుకును', అనే శ్రద్ధతో భక్తులు దేవాలయములకు వెళ్తారు. 'దేవునికి కేవలము భక్తిభావము కావలసి ఉంటుంది', భక్తిభావమున్న భక్తులు దేవస్థానములో దేవుని దర్శనమును ఏ పద్ధతిలో చేసుకొన్ననూ వారికి భగవంతుని కృప తప్పక అవుతుంది. కాని సాధారణ భక్తులలో అంత భావముండదు, అందువలన వారు దేవుని దర్శనమును అధ్యాత్మశాస్త్రాను సారముగా చేసుకోవలసిన అవసరమున్నది.

దీపానికి పెట్టే గాజుబుడ్డీకి మసి అంటితే దానిని శుభ్రపరచవలసి ఉంటుంది, అప్పుడు మాత్రమే దీపము యొక్క నిజమైన కాంతి, ప్రకాశము వెలుపలకు వచ్చుటకు సాధ్యమౌతుంది. అదే విధముగా దేవుని ప్రత్యక్ష దర్శనము చేసుకొనుట కంటే ముందు, మన చుట్టూ ఉన్న రజో-తమో గుణములనే మసిని దూరము చేసి భావజ్యోతిని అంతరంగములో జాగృతము చేయవలసి ఉంటుంది, ఇలాచేస్తే మాత్రమే భగవంతుని నుండి ప్రక్షేపితమగు చైతన్యము మరియు కృప యొక్క సంపూర్ణ లాభము మనకు దొరుకుతుంది. దేవుని దర్శనమును చేసుకొనే యోగ్య పద్ధతి వలన ఇది ఎలా సాధ్యమౌతుందనే విషయంను ఈ గ్రంథములో ఇవ్వబడినది. ఈ గ్రంథములో కేవలము యోగ్య పద్ధతులను మాత్రమే ఇవ్వక వాటి వెనుకనున్న సూక్ష్మములోని అధ్యాత్మశాస్త్రము కూడా ఇవ్వబడినది. దీనివలన ఆ పద్ధతులపట్ల మరియు ధర్మశాస్త్రముపట్ల శ్రద్ధ నిర్మాణమగుటకు తోడ్పడుతుంది.

కాళ్ళు కడుక్కొని దేవస్థానములో ఎందుకు ప్రవేశించవలెను; దేవస్థానములో ప్రవేశించునపుడు మన భావము ఎలా ఉండవలెను; దేవుని మూర్తి, ఎదుటనున్న తాబేలు/నంది ప్రతిమ వీటి మధ్యలో నిలబడి లేదా కూర్చుని దేవుని దర్శనము చేసుకోకుండా తాబేలు ప్రతిమ ప్రక్కన

నిలబడి దేవుని దర్శనము ఎందుకు చేసుకోవలెను, దేవుని దర్శనము చేసుకుంటున్నప్పుడు ఏ ప్రార్థనను చేయవలెను, దేవుని చుట్టూ ప్రదక్షిణలు ఎందుకు, ఎలా మరియు ఎన్ని చెయ్యవలెను; దేవునికి డబ్బులు, కొబ్బరకాయ మొ॥ వాటిని సమర్పించుటకు గల మహత్యమేమిటి ఇలాంటి అనేక ప్రశ్నలకు సమాధానము ఈ గ్రంథములో ఇవ్వబడినది. 'ఈశ్వర ప్రాప్తి'యే మానవుని అంతిమ ధ్యేయమైనందున దానిని సాధించుటకు హిందూ ధర్మములో ప్రతిఒక్క ధార్మిక విధిని ఎంత లోతుగా మరియు సూక్ష్మంలో ఆలోచించారని ఈ గ్రంథమును చదువుచున్న ప్రతీక్షణము అనుభవించవచ్చును.

ఈ గ్రంథములో తెలిపినట్లు యోగ్య పద్ధతుల అనుసారంగా దేవుని దర్శనము చేసుకుంటే మరియు ఈ విషయాన్ని తమ బంధువులకు, ఇరుగుపొరుగు వారికి తెలిపితే ఈ గ్రంథము వ్రాసినందుకు నిజంగా సార్థకమైనదని మేము భావిస్తాము. భక్తులు పైన చెప్పిన పద్ధతుల ప్రకారంగానే దేవుని దర్శనమును చేసుకొని దాని లాభము వారికి దొరకాలని శ్రీ గురుచరణముల యందు ప్రార్థన. – **సంకలనకర్త**

## పాఠకులకు విన్నపము

సాధకులకు ఈశ్వరుని కృపవలన జ్ఞానము లభించే ప్రక్రియ యొక్క వేగము తీవ్రంగా ఉండుటవలన మరియు చెడుశక్తులు జ్ఞానప్రాప్తి కార్యములో ఆటంకములను కలిగించి తప్పుడు జ్ఞానమునిచ్చే అవకాశముండటవలన జ్ఞానము గ్రహించు సాధకుల నుండి ఏదైనా చిన్నచిన్న తప్పులు జరిగే అవకాశముంటుంది. అందువలన సాధకులకు లభించిన జ్ఞానము మరియు ధర్మశాస్త్రములో చెప్పిన వివిధ ఆచారముల గురించిన ప్రయోగాత్మక స్థాయిలోని జ్ఞానము లేదా సిద్ధాంత స్థాయిలోని జ్ఞానము వీటిలో భేదము ఉండవచ్చును. మనము 'ధర్మశాస్త్ర'మును ప్రమాణంగా పరిగణించడం వలన పాఠకులకు ప్రయోగాత్మక లేకా సిద్ధాంతములో భేదము కనిపించినట్లైతే మాకు తెలియజేయగలరని విన్నపిస్తున్నాము. గ్రంథము యొక్క తరువాయి ఆవృత్తిలో యోగ్యమైన మార్పులను చేయగలము. – **ప్రకాశకులు**

# అనుక్రమణిక

(కొన్ని వైశిష్ట్యపూర్ణమైన సూత్రములను ‘ * ’ చిహ్నాతో చూపించడం జరిగినది.)


1. దేవస్థాన ప్రాముఖ్యత 18

2. దేవస్థానములో దర్శనము చేసుకొనుటకు గల ప్రాముఖ్యత 21

3. ‘మందిరము’ అనుటకంటే ‘దేవస్థానము’ లేదా ‘దేవాలయము’ అను శబ్దము యోగ్యమైనది 22

4. దేవస్థాన రూపకల్పనలో ఏడుస్థాయిలు, వాటికి సంబంధించిన తత్త్వము మరియు వాటి ప్రాముఖ్యత 22

5. దేవస్థానములో దర్శనము చేసుకొను యోగ్యపద్ధతి (సంపూర్ణవిధి) 24

6. దేవస్థానములో ప్రవేశించే ముందు చేయవలసిన విధులు వాటి శాస్త్రము 32

* దేవస్థానములో ప్రవేశించుటకు ముందు మన శరీరము పై ఉన్న తోలుతో చేయబడిన వస్తువులను ఎందుకు తీసివేయవలెను ? 32
* కాళ్ళుకడుక్కొని దేవస్థానములోకి ఎందుకు ప్రవేశించవలెను ? 37
* కాళ్ళుకడుక్కొన్న తరువాత మనపై నీళ్ళు ఎందుకు చిలకరించుకోవలెను ? 38
* కొన్ని దేవస్థానాలలో పురుషులు చొక్కా తీసి ప్రవేశించవలెననే నియమము ఎందుకు చేయబడినది ? 40
* దేవస్థానములో దర్శనమునకు వెళ్ళునప్పుడు తలను కప్పుకొనుట యోగ్యమా – అయోగ్యమా ? 40
* దేవస్థాన ప్రాంగణము నుండి కలశ దర్శనమును ఎందుకు చేసుకోవలెను ? 42

7. దేవస్థానంలో దర్శనము చేసుకొనుటకు ప్రాంగణము నుండి సభామండపము వైపు వెళ్ళు పద్ధతి 45

8. దేవస్థాన మెట్లు ఎక్కుట 47

9. సభామండపములో ప్రవేశించుట 48

10. సభామండపము నుండి గర్భగుడికి వెళ్ళు పద్ధతి 50

11. దేవుని దర్శనము చేసుకొనుటకంటే ముందు చేయవలసిన విధులు–వాటి శాస్త్రము 50

12. ప్రత్యక్షంగా దేవుని మూర్తిని దర్శించుకోవడం 52

13. దేవస్థాన గర్భగుడిలో ప్రజలకు ప్రవేశం లేకుండుటకు కారణాలు 59

14. దేవుని దర్శనమైన తర్వాత చేయవలసిన విధులు వాటి శాస్త్రము 60

15. దేవునికి ప్రదక్షిణ చేయుట 61

* దేవుని కుడివైపు నుండి ఎడమవైపుకు ప్రదక్షిణలు చేయు ప్రాముఖ్యత 65

16. దేవస్థానములో దర్శనం చేసుకున్న తరువాత దానము చేయుట 83

17. తీర్థ–ప్రసాదాలను స్వీకరించుట, నామజపము చేయుట 85

18. దేవస్థానము నుండి వెలుపలకు వచ్చునపుడు చేయవలసిన ఆచరణలు–వాటి శాస్త్రము 89

19. దేవస్థానములో దర్శనము చేసుకొను వివిధ విధుల ద్వారా వ్యష్టి మరియు సమష్టిపై ఏ పరిణామము జరుగుతుంది ? 91

20. దేవస్థానము సూక్ష్మపరీక్ష, దాని గురించి భగవంతుని కృప నుండి దొరికిన జ్ఞానము మరియు సాధకులకు వచ్చిన అనుభూతి 93

21. దేవస్థానములో దర్శనము చేసుకొంటున్నపుడు వచ్చిన అనుభూతులు 98

**మరింత ఎక్కువ సూక్ష్మస్థాయి అధ్యాత్మశాస్త్రీయ జ్ఞానము**

1. దేవస్థానములో దర్శనము చేసుకొను ప్రాముఖ్యత 100

2. దేవస్థానములో దర్శనము చేసుకొను పద్ధతి, దాని శాస్త్రము 100